


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 9 అక్టోబర్ 2025 పేజీలు 8


కాంగ్రెస్ అభ్యర్థిగా

# నవీన్ యాదవ్

- అభ్యర్థిత్వాన్ని ఆమోదించిన ఏఐసిసి చీఫ్ ఖర్గే
- రసవత్తరంగా మారనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక



జూబ్లీహిల్స్, మేజర్‌న్యూస్: నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధి ష్టానం ఎట్టకేలకు నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం పెల్లుబికింది. తనను నమ్మి తనకు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు ఖర్గే, సిఎం రేవంత్, తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి అందరిని కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నవీన్ యాదవ్ తెలిపారు.



# ఆగని అక్రమ నిర్మాణాలు

- ఎల్బీనగర్‌లోని మూడు డివిజన్లలో అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలు
- కేరాఫ్‌గా మారిన హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలు నిల్
- మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులకు అంతా చూసుకుంటున్నామంటున్న అక్రమార్కులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూడు డివిజన్లలో అనుమతులు లేకున్నా నిర్మాణాలు ఆగడం లేదు. భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలకు హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లు కేరాఫ్‌గా మారాయి. స్థానికులు ఆయా నిర్మాణాలపై మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం పలు అనుమనాలకు తావిస్తోంది. అంతేస్థాయిలో అక్రమార్కులు కూడా తమ వద్దకు ఎవరూ రారనే ధీమాతో అక్రమ షెడ్ల నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకుని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని, షెడ్ల నిర్మాణాలతో జనావాసాల మధ్య ప్రమాదకర వ్యాపారాలకు అనుమతులు ఇవ్వకుండా చూడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అక్రమ షెడ్ల నిర్మాణాలకు కేరాఫ్‌గా మారిన ఆ మూడు డివిజన్లు..

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ ఈ మూడు డివిజన్లు అక్రమ షెడ్ల నిర్మాణాలకు కేరాఫ్‌గా మారాయి. ప్రధాన రహదారులు, గల్లీల్లో అనుమతులు లేని నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా హయత్ నగర్ డివిజన్ బంజారా కాలనీ రోడ్డులోని డిఫెన్స్ కాలనీ, మన్సూరాబాద్ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం ఎదురుగా, ఆ సమీపంలోని రాఘవేంద్ర హోటల్ ఎదురుగా, నాగోల్‌లోని రవాణా శాఖ ఆఫీస్ పక్కన, డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్ చౌరస్తాలోని తాజా హోటల్ వెనుక వైపున అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఆయా నిర్మాణాలపై స్థానికులు అధికారుల ధ్రుష్టికి తీసుకువెళ్లినా పట్టిం చుకోకపోవడంతో మరిన్ని నిర్మాణాలు చేపట్టేందుకు అక్రమార్కులు సిద్ధమవుతున్నారు. మిగతా 2లో

## నకిలీ ఆన్‌లైన్ గేమింగ్ మోసగాళ్లను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

- నిందితుల నుండి 02 ల్యాప్‌టాప్‌లు,30 మొబైల్ ఫోన్లు,32 చెక్ బుక్స్,23 ఏటీఎం కార్డులు,48 సిమ్ కార్డులు
- వివరాలు వెల్లడించిన సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయిశ్రీ, ఎస్ఓటీ డీసీ శోభన్ కుమార్





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నకిలీ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మోసాలు చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్‌లు. బుధవారం మీడియా సమావేశంలో సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయిశ్రీ, ఎస్ఓటీ డీసీ శోభన్ కుమార్ వివరాలు వెల్లడించారు. సత్యనారాయణ వర్మ అనే వ్యక్తి బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు డొప్పలపూడి నవీన్ కుమార్, సందీప్ కుమార్, పృథ్వి రామరాజు, పవన్ వెంకట నాగ భరద్వాజ్, రామాంజనేయులు అనే వ్యక్తులను ఉద్యో గులుగా పెట్టుకుని బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్నాడు. మిగతా 2లో

అతిత్వరలో మెరుగైన వసతులతో అందుబాటులోకి

## అల్వాల్ టిమ్స్ హాస్పటల్ : ఎమ్మెల్యే శ్రీగణేష్

1000 పడకలతో న్యూరాలజీ, ట్రామాకేర్, క్యాన్సర్, ఆర్థోపెడిక్ తదితర 19 విభాగాల వైద్య సేవలు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పరిశీలించారు. హెల్త్ డిపార్ట్మెంట్ మరియు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పనులు ఎలా జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ అధికారులతో పేదవాడు అత్యవసర సమయాలలో వైద్యం కోసం హాస్పటల్ కు వచ్చినప్పుడు ఎటువంటి కన్ఫ్యూజన్ లేకుండా వారికి ఎక్కడెక్కడ ఏ సేవలు అందుబాటులో ఉంటాయో హాస్పటల్లోకి వచ్చిన వెంటనే తెలిసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మిగతా 2లో



# ఆగని అక్రమ నిర్మాణాలు







**మొదటిపేజీ తరువాయి...** పట్టించుకోని అధికారులు..
హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో అనుమతులు లేని నిర్మాణాలపై స్థానిక ప్రజలు మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ముడుపులు తీసుకుని ఏమీ తెలియనట్టుగా ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా వచ్చి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించగా, నామమాత్రంగా పరిశీలించి లక్షల్లో డబ్బులు తీసుకుని తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారు. అధికారులే తమ చేతుల్లో ఉన్నారని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ బెదిరింపులకు పాల్పడుతుండడంతో స్థానికులు సైతం ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి నెలకొన్నది. గతంలోనూ ఓ టౌన్ ప్లానింగ్ అధికారి ముడుపులు తీసుకుంటూ ఏసీబీ వారికి పట్టుబడిన సంగతి తెలిసిందే. అయినా అధికారుల తీరు మారకపోవడం గమనార్హం. వారి తీరుతో ఆయా డివిజన్లలో అనుమతులు లేని నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. పెద్ద ఎత్తున చేపడుతున్న అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండగా, ఆయా షెడ్లలో ప్రమాదకర వ్యాపారాలు మొదలు పెడితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.


### అతిత్వరలో మెరుగైన వసతులతో అందుబాటులోకి


## అల్వాల్ టిమ్స్ హాస్పటల్ : ఎమ్మెల్యే శ్రీగణేష్


**మొదటిపేజీ తరువాయి...** త్వరితగతిన నిర్మాణం పూర్తి కావడానికి ఏరకమైన సహాయ సహకారాలు అవసరమైనా అందిస్తానని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గార్ల దృష్టికి కూడా తీసుకువెళ్లి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ కూడా ఇందులో విలీనం అయినందున ఇక్కడ టీచింగ్ హాస్పిటల్ కూడా ఏర్పాటు చేస్తున్నారని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇన్ని వసతులతో ఇంత మంచి హాస్పటల్ ఏర్పాటు కావడం ఆనందంగా ఉందని, 1000 పడకలు అందుబాటులోకి రానున్నాయని, న్యూరాలజీ, ట్రామాకేర్, క్యాన్సర్, ఆర్థోపెడిక్ మొదలగు 19 విభాగాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని,మెడికల్ కాలేజీ కూడా 23 విభాగాలతో టీచింగ్ హాస్పిటల్ ఏర్పాటు కాబోతుందని,మెరుగైన వసతులతో అతి తొందరలోనే నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవం చేసి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లు కదిర్వన్,యువజన కాంగ్రెస్ నాయకులు అరవింద్,వేణుగోపాల్ రెడ్డి,రామ్, బాలరాజు, హయత్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆన్‌లైన్ గేమింగ్ మోసగాళ్లను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు







**మొదటిపేజీ తరువాయి...** ఈ మేరకు పక్కా సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు, సైబర్ క్రైమ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అరెస్ట్ చేశారు. వీరు సుపాగో వెబ్ సైట్‌లో హోస్ట్ చేయబడిన గేమింగ్ పోర్టల్ డోడ్జ్ బుక్777 ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఈ గ్యాంగ్ నకిలీ గేమింగ్ ప్లాట్ ఫారమ్ ల ద్వారా అమాయక బాధితులను మోసగించి, అవాస్తవ లాభాలను చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసిందని తెలిపారు. నిందితులు టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా కార్యకలాపాలు నిర్వహించినట్లు గుర్తించామన్నారు. మోసపూరిత లావాదేవీలు కోసం వీరు అడ్డా కూలీలు, ఇతరుల నుండి ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ పత్రాలను సేకరించి 120కి పైగా బ్యాంకు ఖాతాలను ఉపయోగించారని గుర్తించామన్నారు. మొత్తం లావాదేవీలు ఇంకా గుర్తించాల్సి ఉందని సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ సాయిశ్రీ తెలిపారు. ఇప్పటి వరకు ఖాతాలో ఉన్న దాదాపు రూ 14,00,000లను సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుండి 2ల్యాప్ టాప్‌లు, 30 మొబైల్స్, 32 చెక్ బుక్స్, 23 ఏటీఎం కార్డులు, 48 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. పౌరులు తమ ఓటీపీలు, పిన్ నెంబర్లు లేదా బ్యాంక్ వివరాలను ఎవరికీ షేర్ చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు. నిందితులపై సైబరాబాద్ లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నం. 2473/2025, 2(37), 318(4), 336(3), 338, 340(2) రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్, ఐటీ చట్టం, 2000-2008 లోని సెక్షన్ 66-సి, 66-డి కింద కేసులు నమోదు చేశామని తెలిపారు.




## మా అబ్బాయి పెళ్లికి రండి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య జేష్ట కుమారుడు దుంబాల సాయి కుమార్ వివాహం ఈ నెల 12 వ తేదీన సరోజతో నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల గ్రామంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరగనుంది. తన కుమారుడు సాయి పెళ్లికి తప్పకుండా హజరు కావాలని కోరుతూ బుధవారం ఆయన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి పెండ్లి పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్, తోట నాగేష్, మైనారిటీ నేత నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రంగా లక్ష్మారెడ్డి కూతురు వివాహ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నేత మారెడ్డి రాజశేఖర్ రెడ్డి సహకారంతో బుధవారం తరుణ్ ఈ నెల వ తేదీన జరగబోయే తన వివాహనకి హజరు కావాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డిని కలిసి పెండ్లి పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్ తదితరులు ఉన్నారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్

## గృహిణి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నల్గొండ జిల్లాకు చెందిన గజ్జల శ్రీకాంత్ రెడ్డి, తన భార్య పిల్లలతో కలిసి రెండు నెలల క్రితం తుక్కుగూడ ప్రాంతానికి వచ్చి, జీవనోపాధి కోసం లక్ష్మీ ఆసుపత్రి సమీపంలో కర్రీ పాయింట్ నడుపుతున్నాడు. ఈ నెల 1న ఉదయం 7గంటలకు అతని భార్య గజ్జల సంధ్యారాణి (32) ఎల్లారెడ్డి గూడలో ఉంటున్న తన సోదరుడి ఇంట్లో జరుగుతున్న ఫంక్షన్ కి వెళ్ళింది. అనంతరం అతని భార్య 3వ తారీకు ఉదయం 10గంటలకు అతనికి ఫోన్ చేసి ఇంటికి వస్తున్నట్లు సమాచారం ఇచ్చింది, కానీ రాలేదు. మళ్లీ 7వ తారీకు సాయంత్రం ఐదు గంటలకు అతని భార్య సంధ్యారాణి అతనికి ఫోన్ చేసి తాను తుక్కుగూడకు చేరుకున్నానని, కానీ ఇంటికి రాలేనని చెప్పి, కాల్ డిస్కనెక్ట్ చేసింది. ఆ తర్వాత శ్రీకాంత్ రెడ్డి తన భార్య మొబైల్ నెంబర్ కి కాల్ చేయగా, ఆమె కాల్ లిఫ్ట్ చేయలేదు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీ పిడియాట్రిక్ విభాగం ప్రొఫెసర్‌గా డా. ఎన్. రవికుమార్ నియామకం- పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్‌గా,ఆతర్వాత ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన పిడియాట్రిక్ విభాగం ప్రొఫెసర్ డా. ఎన్. రవికుమార్ విధులు నిర్వహించిన , ఆయనను వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ క్రిష్టియానా చోంగ్తు ఉస్మానియా మెడికల్ కాలేజీలోగల పిడియాట్రిక్ విభాగం ప్రొఫెసర్‌గా నియమించారు. ఈ మేరకు బుధవారం డా. ఎన్. రవికుమార్ ఉస్మానియా మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డా. శంకర్ వేంకటేష్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకుని, పిడియాట్రిక్ విభాగం ప్రొఫెసర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డా. ఎన్. రవికుమార్ మాట్లాడుతూ తాను నిలోఫర్ ఆసుపత్రిలో పిడియాట్రిక్ విభాగంలో ఎంతో సేవలు అందించానని, ఇకనుంచి తన సేవలను ఇక్కడి మెడికల్ కాలేజీలోకూడ తనవంతు బాధ్యతగా పూర్తి సేవలను అందిస్తానని ఆయన "మేజర్‌న్యూస్"కు తెలిపారు.



## కొలన్ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాంపేట్ ముద్దుబిడ్డ, ఆపదలో ఉన్న నిరుపేదలకు కొండంత అండనిచ్చే ఆపద్బాంధవుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం రాజేశ్వరి వృద్ధుల అనాధ ఆశ్రమం నందు ఎం శ్రీనివాస్ (ఆటో) ఆధ్వర్యంలో కే ఎస్ ఆర్ తనయుడు కొలన్ తరుణ్ రెడ్డి, మన్నే మహేష్ యాదవ్ లు అన్నదాన కార్యక్రమములో పాల్గొని వారి యోగ క్షేమాలు తెలుసుకొని. వారి చేతుల మీదుగా వృద్ధులకు అన్నం వడ్డించడం జరిగింది. తండ్రికి తగ్గ తనయుడుగా కొలన్ తరుణ్ రెడ్డిని వారు కొనియాడారు. అనంతరం వృద్ధులంతా కొలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆశీర్వదించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయ రంగంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌస్, సురేష్ నాయక్, ప్రసాద్ గౌడ్, బాలకృష్ణ, సుధాకర్, మిర్చి, భూషణం, మధు, గోపాల్, సత్యవతి, వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేకంగా కంట్రీమేడ్ పిస్తోల్‌ను అధిక ధరకు అమ్ముతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్-ఫలక్‌నుమా పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు నిందితులు ఏకంగా కంట్రీమేడ్ పిస్తోల్‌ను కలిగిఉండి,అధిక ధరకు అమ్ముతుండగా స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్,ఫలక్‌నుమా పోలీసులు సంయుక్తంగా బుధవారం దాడులు నిర్వహించి, ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి ఓ కంట్రీ మేడ్ పిస్తోల్‌ను, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నగర అదనపు కమీషనర్ ( క్రైమ్స్ అండ్ సిట్) తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....జార్ఖండ్ రాష్ట్రంనుంచి నగరానికి వలసగా వచ్చి లింగంపల్లిలో నివసిస్తున్న విజయ్ యాదవ్ (25),ఇదే రాష్ట్రానికి చెంది,సంతోష్‌నగర్‌లో నివసిస్తున్న అతని స్నేహితుడు బంటీ కుమార్ యాదవ్(22)లు ఇద్దరుకల్సి చాంద్రాయణ్‌గుట్టలోని పలు బార్ అండ్ వైన్ షాప్‌లవద్ద పండ్లు అమ్మేవారు. మూడు నెలల క్రితం ఏ-1 విజయ్ యాదవ్ కంట్రీ మేడ్ పిస్తోల్‌ను ఇతనికి తెలిసిన బీహార్‌కు చెందిన సోను కుమార్‌వద్దనుంచి రూ.58వేలకు కొనుగోలు చేశాడు. విజయ్ యాదవ్, బంటీ కుమార్ యాదవ్‌లుకల్సి సంఘ వ్యతిరేక శక్తులకు అధిక ధరకు కంట్రీమేడ్ పిస్తోల్‌ను అమ్ముతూ అధికంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, ప్రత్యేకంగా ఫలక్‌నుమా పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి, ఇద్దరిని అరెస్టుచేసి,వారివద్దనుంచి కంట్రీ మేడ్ పిస్తోల్‌ను,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం




చేసుకోవడం జరిగిందని, సోను కుమార్ పరారీలో ఉన్నట్లు అదనపు కమీషనర్ తెలిపారు. ఈ కేసును ఏ.సి.పి. జి. వేంకటేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపతి ఆధ్వర్యంలో సిసిఎస్ జోనల్ టీమ్,ఫలక్‌నుమా పోలీసులు పాల్గొన్నారు.

## బ్యాంక్‌కాక్ రాజధాని నగరంలో జరిగిన ఫేస్ కరెక్షన్ ట్రైనింగ్‌లో గోల్డ్ మెడల్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్‌ను సాధించిన డా. దివ్య చందనా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః థాయ్‌లాండ్ దేశంలోని బ్యాంక్‌కాక్ రాజధాని నగరంలో ఇటీవల జరిగిన ఎన్.ఎస్.ఎఫ్.ఏ. అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వారం రోజుల "పి.ఎం.యు." శిక్షణ తరగతుల్లో హైదరాబాద్ నగరానికి చెందిన రిషీ క్లీనిక్ యాజమాని, ప్రముఖ దెర్మటాలజీ,స్కిన్ స్పెషలిస్ట్ డా. దివ్య చందనా మొట్ట మొదటిసారిగా ఫేస్ కరెక్షన్‌లో గోల్డ్ మెడల్‌ను,సర్టిఫికేట్‌ను సాధించి, సరికొత్త రికార్డును సృష్టించారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఫేస్ కరెక్షన్ శిక్షణలో డా. దివ్య చందనా హైదరాబాద్ నగరంనుంచి మొట్ట మొదటిసారిగా పి.ఎం.యు. శిక్షణలో గోల్డ్ మెడల్,సర్టిఫికేట్‌ను సాధించడం ఎంతో గ ర్వనీయం. ఈ సందర్భంగా బుధవారం డా. దివ్య చందనా ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ బ్యాంక్‌కాక్‌లో ఎన్.ఎస్.ఎఫ్.ఏ. అకాడమీ తరపున నిర్వహించిన వారం రోజుల పి.ఎం.యు.శిక్షణలో తనకు గోల్డ్ మెడల్,సర్టిఫికేట్ రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఫేస్ కరెక్షన్‌లో అకాడమీవారు తనలోనున్న ప్రతిభను గుర్తించి, తనకు గోల్డ్



మెడల్‌ను,సర్టిఫికేట్‌ను అందజేశారని,ఇది తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తాను కేవలం స్కిన్ సంబంధించిన చికిత్సలే కాకుండ సామాజీక సేవ రంగంలో ఎప్పటికి ముందుండి,తనవంతు సేవలు అందిస్తుంటానని డా. దివ్య చందనా తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో సత్తూర్ శిరీష చెరగని సంతకం

**-స్టాప్ ఓట్ చోరీ కార్యక్రమం విజయవంతం**

**-పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తూర్ శిరీష**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: టి పి సి సి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ గౌడ్ పిలుపుమేరకు శేర్లింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ టిపిసిసి జనరల్ సెక్రటరీ జగదీష్ గౌడ్ నిర్వహించిన "స్టాప్ ఓట్ చోరీ" కార్యక్రమానికి శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ హాజరయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో సత్తూర్ శిరీష చెరగని సంతకంగా నిలిచారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపుమేరకు స్టాప్ ఓటు చోరీ నినాదంతో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరి సంతకాలు సేకరించి ఎలక్షన్ కమిషన్ కు అప్పగించే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్య షాపు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోండి

**చార్మినార్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాసరావు**

చార్మినార్, మేజర్ న్యూస్:చార్మినార్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2025-2027 సంవత్సరానికి గాను మద్యం షాపుల నిర్వహణకు లైసెన్స్ పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చార్మినార్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రిటైల్ మద్యం షాపుల నిర్వహణకు 2025 డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు నడిపించుకోవడానికి కొత్త లైసెన్సులను పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు కలిగిన వారు ఎవరైనా ఆసక్తి కలవారు మూడు లక్షల రూపాయలు (నాన్ రిఫండబుల్) చెల్లించి ఈ నెల18 వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. షాపు కేటాయింపు పొందిన వారికి లైసెన్సు రెండేళ్ల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు. మద్యం దుకాణాల కోసం తమ దరఖాస్తులను సంబంధిత డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ మరియు కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, తెలంగాణ రాష్ట్రం కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన మద్యం దుకాణాల దరఖాస్తులు నాంపల్లిలోని అబ్కారీ భవన్ లో నాలుగో అంతస్తులో స్వీకరించబడతాయని ఆయన తెలిపారు.

## కోటి దీపోత్సవం వేడుకలకు ఎర్రబెల్లి సతీష్ రావుకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పరమ పవిత్రమైన కార్తీక మాసం ఆధ్యాత్మిక సాధనకు, మోక్షసాధనకు విశిష్టమైనది. ఆధ్యాత్మిక పరంగా ఈ మాసానికి అపారమైన ప్రాముఖ్యత ఉంటుంది. ఇందులో భాగంగానే కార్తీక మాసం సందర్భంగా గాజులరామరంలో శ్రీశ్రీశ్రీ నకులేశ్వరీదేవి సిద్ధిపీఠం వారి ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి 28 వరకు జరగనున్న కోటి దీపోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావుకి ఆహ్వాన పత్రికను పండితులు కజ్జపు అఖిలేశ్వర్ శాస్త్రి, తిరునగిరి నరేంద్ర ఆచార్యులు, వారి వేద పండితుల బృందం సభ్యులు అందించారు.

## సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డా. కె. లలితాదేవి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డా. కె. లలితాదేవి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించి నేపథ్యంలో మంగళవారం డి.ఎం.అండ్ హెచ్.ఓ. ప్రత్యేకంగా సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నేరుగా ఆసుపత్రిలో డెలివరి అయిన ఓ మహిళవద్దకు వెళ్ళి,ఆసుపత్రిలో లభిస్తున్న వైద్య సేవల గురించి స్వయంగా అడిగితెలుసుకున్నారు. అంతేగాక ఆర్యోగ కేంద్రంలో అన్ని రికార్డులను ,రిజిస్టర్లను ప్రత్యేకంగా పరిశీలించి,నిర్వహణ పద్ధతులు రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై ఆమె సమీక్షా నిర్వహించారు. విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది,ఇతర ఉద్యోగుల హాజరు,విధి నిర్వహణ గురించి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. రోగులందరికి మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ ప్రతిష్టను,ఆసుపత్రి ప్రతిష్టను పెంచేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని మందుల స్టోర్‌ను సందర్శించి,అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయో,లేదో పరిశీలించారు. కేంద్రంలో ఏవరైనా విధులపట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించిన సహించేదిలేదని,అట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధారిణిని డా. గీతా,స్థానిక వైద్యులు అర్చన,ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి





హయత్ నగర్, మేజర్ న్యూస్ః మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. బుధవారం ఐవీఎఫ్ మహిళా విభాగం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో రాణించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళా విభాగం అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మంజుల, కోశాధికారి నళిని, అడ్వైజర్ మణిమాల తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో కారు జోరు...

– పాదయాత్ర ద్వార ఇంటింటికి మాగంటి సునితా గోపీనాథ్







ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కారు పార్టీ ప్రచారంలో జోరు పెంచింది. డివిజన్ పరిధిలోని బీ.శంకర్‌లాల్ నగర్, సుల్తాన్‌నగర్, ఎర్రగడ్డలో కూకట్‌పల్లి ఎమ్మేల్యే మాధవరం కృష్ణా రావుతో కలిసి మాగంటి సునిత బుదవారం నిర్వహించిన పాదయాత్రలో మహిళలు బీఆర్‌ఎస్ పార్టీ నేతలకు ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు సునిత గడపగడపకు వెళ్లి తాను మాగంటి గోపీనాథ్ సతీమణిగా పరిచయం చేసుకుంటు బీఆర్‌ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు మీ అందరికి అందేవిధంగా ఆయన ఎంతో కృషి చేశారు. నేడు కాంగ్రేస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రహించి గతంలో మాగంటి గోపీనాథ్‌కు ఎలాగ అండగా ఉన్నారో ఆయన ఆశయసాధనకు మీ ముందుకు వస్తున్న నన్నూ ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి సహాకరించాలని సునిత విజ్ఞప్తి చేశారు. కృష్ణా రావు మాట్లాడుతూ భగవంతుడు చిన్నచూపు చూసిన కారణంగ మాగంటి గోపీనాథ్‌ను మన నుండి దూరం చేసినా ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను బీఆర్‌ఎస్ పరచిపోలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి 8 స్థానాలు, ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రేస్ పార్టీకి 8 మంది ఎంపీలను అందించిన తెలంగాణ ప్రజలకు మెండిచేయి చూపిస్తున్న పార్టీలను నమ్మకుండ మీ నాయుకులు మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునితకు విజయాన్ని అందజేసి రెండు పార్టీలకు తగిన గుణపాఠం చేప్పాలని కృష్ణా రావు పార్టీ నేతలు, కార్యకర్తలు స్థానిక ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవిందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొనేషన్ మాజీ చైర్మెన్ ఇంతియాజ్ ఇషాఖ్, డివిజన్ నేతలు షరీఫ్ ఖురేషి , అజీం, రసూల్, బీఆర్‌ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మను దర్శించుకున్న రవీందర్ యాదవ్

చందానగర్,మేజర్ న్యూస్ : విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కుకున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుంటాము అని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు.



# మంత్రిని కలిసిన దళిత సేన నాయకులు




హయత్ నగర్, మేజర్ న్యూస్ః రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను బుధవారం దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పల్లెర్ల వెంకటేశం ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితులను కించపర్చే విధంగా ఎవరు మాట్లాడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. వెంకటేశం వెంట దళిత సేన ప్రధాన కార్యదర్శి తొంట బాబు, సురేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మత్తులో భర్తతో గొడవపడి ఇంటినుంచి వెళ్ళిపోయిన భార్య



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ఃభార్య,భర్తలు తాగుడుకు అలవాటుపడి,తరచుగా వారిద్దరు గొడవ పడడం,అనుకోకుండా భర్తకు చెప్పకుండా భార్య ఇంటినుంచి వెళ్లిపోయిన సంఘటన కుల్సుంపురా పోలీస్ స్టేషన్‌లో గత ఏనిమిది నెలల క్రితం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి కుల్సుంపురా ఎస్.ఐ. కారుకొండ రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.... జియాగూడలోని సాయి దుర్గానగర్ ప్రాంతంలో పి. శ్రీనివాస్,పి.సునీతలు భార్య,భర్తలు నివసిస్తుండేవారు.. వీరిద్దరుకల్సి లేబర్‌గా పనిచేస్తుండేవారు. వీరిద్దరికి కల్లు,మద్యం తాగే అలవాటు ఉండెదని, తాగిన మత్తులో భార్య,భర్తలు తరచుగా గొడవపడుతుండేవారని పోలీసులు తెలిపారు. సునీత (26) భర్తతో గొడవపడినప్పుడల్లా తరచుగా భర్తకు చెప్పకుండ ఇంటినుంచి వెళ్ళిపోవడం, కొన్ని రోజుల తర్వాత తిరిగి ఇంటికి వచ్చేదని భర్త ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్.ఐ. తెలిపారు. భర్తకు చెప్పకుండా ఇంట్లోనుంచి వెళ్ళిపోయి,రోజులు గడిచినప్పటికి భార్య ఆచూకి లభించకోవడంతో,భర్త శ్రీనివాస్ బంధువుల ఇళ్ళల్లో,స్నేహితుల ఇళ్ళల్లో, ఇతర ప్రాంతాల్లో ఏంతకు వెతికినా భార్య ఆచూకి లభించలేదు. చివరికి భర్త శ్రీనివాస్ 1వ తేది ఏప్రిల్,2025లో కుల్సుంపురా పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్.ఐ. తెలిపారు. కేసు నమోదు చేసుకుని కనిపించకుండా పోయిన సునీత ఆచూకికోసం అన్ని పోలీస్ స్టేషన్లలకు తగిన సమాచారం అందించడం,జరిగిందని,అయినా నేటికికూడ ఆమె ఆచూకి లభించలేదని,ఏవరికైనా సునీత ఆచూకి తెలిస్తే, కుల్సుంపురా పోలీస్ స్టేషన్‌కు ఫోన్ 040-27854766,8712661282 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఎస్.ఐ. రాజేశ్వర్ తెలిపారు. తప్పిపోయిన సునీత 5.2 ఏత్తు,చామన ఛాయ,గుండ్రటి ముఖం కలిగిఉంటుందని,తప్పిపోయిన సమయంలో ఆకుపచ్చ రంగులో తెల్లని చుక్కల చీరను ధరించినట్లు,ఆమెకు తెలుగు,హిందీ భాష మాట్లాడుతుందని ఎస్.ఐ. కె. రాజేశ్వర్ తెలిపారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ కె.సునీల్ పర్యవేక్షణలో ధర్యాప్తు చేస్తున్నారు.

# ఎల్లీ టోట్స్ ప్రీ స్కూల్ ప్రారంభం





హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ సహారా రోడ్డులోని విఠల్ ఎన్‌క్లేవ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లీ టోట్స్ ప్రీ స్కూల్‌ను బుధవారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర సమగ్ర అభివృద్ధికి ఆధునిక విధానాలతో రూపొందించిన ఈ ప్రీ స్కూల్ ఒక నూతన దిశలో ముందడుగు అని అన్నారు. కార్యక్రమంలో పౌండర్, డైరెక్టర్ నికితారెడ్డి, కార్తిక్ రాజారెడ్డి, రణధీర్‌రెడ్డి, వాణి సులోచన తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన కాలనీలలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిన్న రాత్రి కురిసిన వర్షానికి బిఎన్‌రెడ్డినగర్ డి విజన్ పరిధిలోని వినూత్న కాలనీ, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరినగర్, స్నేహమయినగర్ కాలనీ లతో పాటు పరిసర ప్రాంత కాలనీలు వర్షపు నీటితో నిండి వీధులు, రోడ్లు చెరువును తలపించాయి. ముంపుకు గురైన కాలనీలను స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతం నుంచి భారీ వరద రావడతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినూత్న కాలనీ గుండా వరద నీరు ప్రవేశిస్తుందన్నారు. దీనితో వినూత్ననగర్, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరినగర్, స్నేహమయినగర్ కాలనీ రోడ్లపై నీరు చేరుతుందన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిహెచ్ఎమ్‌సి జోనల్ కమీషనర్ 15 రోజుల క్రితం ఈ ప్రాంతంలో పర్యటించి భారీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మించుకునే విధంగా ఒక ప్రణాళిక సిద్దం చేసి నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, తాత్కాలిక సహాయ చర్యలు కొనసాగుతున్నాయని హైడ్రా, జలమండలి, జిహెచ్ఎమ్‌సి సిబ్బంది ఎప్పటికపుడు అందుబాటులో ఉంటారని, ఎక్కడ ముంపు మొదలైనా వెంటనే సహాయక చర్యలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎమ్‌సి ఇంజనీరింగ్ విభాగం డిఇ దామోదర్‌రావు, జలమండలి డిజిఎమ్ రాజగోపాల్, మేనేజర్ భవ్య, హైడ్రా మేనేజర్ రాజశేఖర్, జిహెచ్ఎమ్‌సి విభాగం ఎఈ కార్తీక్, బిజెపి నాయకులు విష్ణువర్దన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, సురేష్‌కుమార్, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



### పి.వో.డబ్ల్యు అధ్యక్షులు అనసూయ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనల్లగొండ పట్టణంలో మంగళవారం కళాశాలకు బయలుదేరిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మైనార్ బాలికను అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను సత్వరం విచారణ చేసి కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ డిమాండ్ చేశారు. బాధితురాలి తల్లిదండ్రులకు నష్ట పరిహారం ఇవ్వాలని, ఇంటర్, డిగ్రీ కళాశాలలో కౌన్సిలింగ్ సెషన్స్ ఏర్పాటు చేసి బాలికలు ప్రేమ పేరుతో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, షీ టీమ్స్, మహిళా సేఫ్టీ నెంబర్లను ఉపయోగించుకోవాలని చెప్పాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, లైంగిక వేదింపుల పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, హింస నిరోధక చట్టాలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఆమె సూచించారు.

# 13న 'సుద్దాల జానకమ్మ హనుమంతు' పురస్కారాల ప్రదానోత్సవం!!

### ఓల్గా రచయిత్రి, మధుప్రియ గాయని, లాలినిధి (నృత్యం)-పురస్కార గ్రహీతలు..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సుద్దాల జానకమ్మ హనుమంతు సాహితీ ,జానపద, నృత్యపురస్కారాల ప్రదానోత్సవం ఈనెల 13న సుందరయ్య విజ్ఞానకేంద్రంలో(ఎస్వీకే) సాయంత్రం 6గం.లకు నిర్వహించనున్నారు.సుద్దాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ (సినీ గేయ రచయిత),సుధాకర్ తేజ,భారతితేజ పేర్కొన్నారు.ఎస్వీకే లో జరిగిన విలేకరుల సమావేశం జరిగింది.ప్రముఖ రచయిత్రి ఓల్గా, పాపులర్ జానపద గాయని మధుప్రియ, లాలినిధి(నృత్యం)లకు ఈ పురస్కారాలను ప్రకటించారు. జస్టిస్ సూరేపల్లి నంద(తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి)ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి,డా.ఎస్.రఘు(ఓయూ)లు అతిథులుగా పాల్గొంటున్నారు.ఎన్‌రెడ్డి రాంరెడ్డి,మడిమడకల నర్సిరెడ్డి(బాల్యస్నేహితులు)కు ప్రత్యేక సన్మానం ఉంటుంది.సుద్దాల సుధాకర్‌తేజ సభకు అధ్యక్షత వహిస్తారు. రచ్చభారతి(స్మృతిగీతం),సీహెచ్ స్వప్న(స్వాగతం),సాహితీ(వందన సమర్పణ)చేస్తారు.లాలినిధి బృందంచే నృత్యప్రదర్శన ఉంటుంది.సుద్దాల అశోక్‌తేజా,సుధాకర్‌తేజా, భారతితో పాటు భూపతి వెంకటేశ్వర్లు(తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం),ఎన్.సోమయ్య(బాలోత్సవం)విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.పురస్కార గ్రహీతలకు ఒక్కొకరికి రూ.10వేలతో పాటు ఘనసత్కారం ఉంటుందని సుద్దాల పేర్కొన్నారు.



# లిప్పన్ కళారూపానికి ఆధునికత

### గీతంలో నెక్సెస్ 2025 పేరిట సృజనాత్మకత, సంస్కృతి, సహకార వేడుక



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ బుధవారం నెక్సెస్ 2025 పేరిట సృజనాత్మకత, సంస్కృతి, సహకారం యొక్క ఉత్సాహభరితమైన వేడుకను నిర్వహించి, లిప్పన్ కళ యొక్క కాలాతీత ఆకర్షణను సమకాలీన వెలుగులోకి తీసుకొచ్చింది. శతాబ్దాల నాటి లిప్పన్ కళారూపాన్ని ఆధునిక లెన్స్ ద్వారా తిరిగి ఊహించుకుంటూ, సాంస్కృతిక వారసత్వాన్ని సమకాలీన డిజైన్ సున్నితత్వాలతో మిళితం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎనిమిది కళాశాలలకు చెందిన 55 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఒకరికి మరొకరు సహకరించుకోవడంతో పాటు ఇతరులతో పరిచయాలను పెంచుకుని, తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. సాంప్రదాయ చేతిపనుల యొక్క సాధారణ అన్వేషణగా ప్రారంభమై, ఆవిష్కరణ, బృంద కృషి, కళాత్మక వ్యక్తీకరణలతో కూడిన కాన్వాస్ గా పరిణామం చెందింది. స్కెచ్ బుక్ లు సంక్లిష్టమైన నమూనాలతో రోజంతా వికసించాయి. నైపుణ్యం కలిగిన చేతుల కింద గాలికి ఎండిపోయిన బంకమట్టి రూపాంతరం చెంది, చేతిపనులను ప్రతిబింబించాయి. వర్ధమాన వాస్తుశిల్పులు శతాబ్దాల నాటి లిప్పన్ కళారూపాన్ని ఆధునిక మెరుగులద్దారు. నెక్సెస్ లో పాల్గొన్న వారంతా తమ ఆలోచనలను ఇతరులతో పంచుకోవడం, నేటి నిర్మాణ, కళాత్మక వ్యక్తీకరణలలో సాంప్రదాయ మూలాంశాలు తాజా అర్థాన్ని ఎలా పొందవచ్చో అన్వేషించడంతో వాతావరణమంతా శక్తి, ఊహతో సజీవంగా మారింది. తత్ఫలితంగా, భారతదేశ కళాత్మక వారసత్వాన్ని, యువత ఆవిష్కరణ స్ఫూర్తిని ప్రతిబింబించే సృజనాత్మక ప్రదర్శనగా నిలిచిపోయింది.
ఈ కార్యక్రమాన్ని వీక్షా నోముల (యూనిట్ సెక్రటరీ, మూడో సంవత్సరం), జక్కిడి అద్వయ స్ఫూర్తి (యూనిట్ డిజైనర్, రెండో సంవత్సరం)తో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రుతి గాప్లి సమన్వయం చేశారు.

# ఘనంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ జన్మదిన వేడుక

## మౌలాలి డివిజన్ అభివృద్ధే ధ్యేయం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ సీనియర్ నాయకురాలు, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాలసునీత శేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి తన కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ కాలనీలు ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహల నడుమ ఆమె కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పూలపల్లి జగదీష్ యాదవ్, కిరణ్ కుమార్, మైనారిటీ నేత ఎంఏ ఖుద్దూస్ తదితరులు కార్పొరేటర్ ను కలిసి పూలబొకే, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్ లో రాజకీయంగా మరింత ఉన్నత పదవులు పొంది, మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు ఆమె తన సేవలందించాలని, సిరిసంపదలతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని కాలనీల ప్రజలు, బీజేపీ నాయకులు ఆమె అనుచరులు, అభిమానులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ...డివిజన్ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా మౌలాలి అభివృద్ధే తన ఏకైక ధ్యేయమని స్పష్టం చేశారు. అన్ని కాలనీలు, మురికి వాడలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన శాయశక్తులా పని చేస్తున్నానని తెలిపారు. ఈ నాలుగున్నర ఏళ్ళ తన పదవీ హయంలో మౌలాలి డివిజన్ ప్రజలకు తన శక్తి మేర సేవలందించానని, రానున్న కాలంలో ప్రజల ఆశీస్సులతో మౌలాలి డివిజన్ ను అభివృద్ధి పథంలో అగ్రగామిగా తీర్చి దిద్దుతానని ఆమె స్పష్టం చేశారు. తనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.





జగద్గిరిగుట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశం కు పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, అక్కిరెడ్డి, మాయ బాలనర్సయ్య, వెంకటేష్ మేస్త్రి, రమణ చారి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు 6 శాతం సీట్లు కేటాయించాలి : కొత్తకొండ శ్రీలక్ష్మి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రజకులకు 6 శాతం సీట్లు కేటాయించాలని చాకలి ఎస్సీ సాధన సమితి అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి కోరారు. బుధవారం ఆమె, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రజకులు 18 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్సీలు గా ఉన్నా రని తెలిపారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అంశం పై బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో లో హా మీ ఇచ్చిన విషయాన్ని శ్రీలక్ష్మి గుర్తుచేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన రాంచందర్ రావు మాట్లాడుతూ.. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విషయాన్ని బీజేపీ పరిశీలి స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన రజక సంఘం అధ్యక్షు డు పి.కిరణ్ కుమార్,సీనియర్ జర్నలిస్ట్ నీలం వెంకన్న, ముదిగొండ వెంకటప్పయ్య, కొండల్ రావు, డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు



# పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...



- యాచారంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ
- పాలించమంటే శాశిస్తున్న స్థానిక ఎమ్మెల్యే
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 8): ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీలను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ ఎస్ పాలన లో కెసిఆర్ తెలంగాణ ప్రజలను ఎంతో అపురూపంగా చూసుకున్నారని, అది ఓర్చుకోలేని కాంగ్రెస్ పార్టీ మోస పూరితమైన హామీలతో ప్రజలకు మాయ మాటలు చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని గ్యారంటీల ముసుగులో కాలం గడుపుతుందని ఆరోపించారు. వారు చేపట్టిన ఏ ఒక్క గ్యారంటీ పేద ప్రజలకు అందడం లేదని, ఇక రైతన్న తిప్పలు కాంగ్రెస్ ప్రభుత్వం లో వర్ణనాతీతమని, యూరియా కోసం రైతులు చేసిన యుద్ధం అందరి కళ్ల ముందు కదలాడుతుందన్నారు. ఇలా ఎన్నో కాంగ్రెస్ చేసిన మోసాల వల్ల నేడు ప్రజలకు చెందాల్సిన ఏ ఒక్క గ్యారంటీ, పథకాలు అర్హుల వద్దకు చేరడం లేదని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పాలన 22 నెలలు గడుస్తున్నా వారు హామీ ఇచ్చిన మహిళలకు 2500, బతుకమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, ఫీజ్ రివెంబర్స్ మెంట్, బీడీ కార్మికులకు పెన్షన్, వరి పంటకు బోనస్,ఉద్యమకారులకు 250 గజాల స్థలం వికలాంగులు వితంతువులకు పెంచడం వంటివి ఏమయ్యాయి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ఎన్నికల ముందు యాచారం మండల కేంద్రం లో పర్యటించినప్పుడు ఫార్మసిటీ రద్దు చేపిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. నేడు హామీ నెరవేర్చకపోవడంతో ఎందుకు మాట మారుస్తున్నారని అడిగిన రైతుల మీద అహంకార పూరిత సమాధానాలు చెబుతున్నారని ఆగ్రహించారు. ఒక్క ఫార్మ విషయంలోనే కాకుండా పాలన విషయం లో కూడా ఎమ్మెల్యే సరిగ్గా నడుచుకోవడం లేదని, ఓట్లు వేశారు, గద్దెనెక్కించారు మీ తో మాకు పనేంటి అన్న చందంగా వ్యవహారిస్తున్నారని పలువురు ప్రజలు కిషన్ రెడ్డి తో చెప్పినట్లు ఆయన వివరించారు. సమయ పాలనతో పాటు మీ పాలన ఎంతో సక్రమంగా ఉండేదాని, నేడు అది కరువైందని ప్రజలు ఆవేదన తో తనకు వివరించారన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక నాయకుడు ముదిరెడ్డి కోదండ రెడ్డి విఫలమయ్యారని తెలిపారు. ఫార్మాసిటీ పట్టా రైతుల భూములకి వెంటనే పట్టాలు పంపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సరైన అవకాశం ప్రజలకు నేడు వచ్చిందని వినియోగించు కోవాలన్నారు. నాయకుల నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ అసంపూర్తి బాకి కార్డును ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ నేతలను బాకీకార్డు చూపించి నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భాషా, మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ,పిఎసిఎస్సి చైర్మన్ రాజేందర్ రెడ్డి, డైరెక్టర్ మక్కపల్లి స్వరూప,నాయకులు రాజు నాయక్, హబీబుద్దిన్, జగదీష్ నాయక్, గోపాల్, మహమ్మద్ కాజు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో పార్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాలనీలలో పార్కులను, రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. బుధవారం ఆయన మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికానగర్ శుభోదయం అపార్ట్మెంట్ వద్ద రూ 8 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ ప్యాచ్ పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ జీహె చ్ఎంసి పరిధిలో నిధుల లేమి ఉండటంతో జీహెచ్ఎంసీ సమావేశాల లో మీ కాలనీల సమస్యలపై గళం విప్పి, కొట్లాడి నిధులు తీసుకుని వచ్చి ఆయా అభివృద్ధి పనులను చేపడుతున్నానని చెప్పారు. కాలనీలలో పార్కులను, రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనన్నా రు. ఈ పార్కులలో కొంతమంది వ్యక్తులు తప్ప తాగి మద్యం సీసాలను ఇష్టానుసారం గా పడేసి నానా చెండాలపు పనులు చేస్తు న్నారని వాపోయారు. ఇదే విషయమై కార్పొ రేటర్, కాలనీ వాసులతో కలిసి,ఎస్ఐ ఉపేం దర్ రెడ్డి కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆకతాయి లు పార్కులను పాడు చేస్తూ, తప్ప తాగి రోడ్లపై స్పీడుగా డ్రైవింగ్ చేస్తున్నా రని వీరి ఆగడాలను కంట్రోల్ చెయ్యడానికి పోలీసులు పెట్రోలింగ్ పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, కాలనీవాసులు సుబ్బారా వు, వెంకట సుబ్బయ్య, వెంకటేశ్వర రావు, సుధాకర్, నరసింహ, బీజేపీ సీనియర్ నాయ కులు నందుయాదవ్, అనంత్, నాని తదితరులు పాల్గొన్నారు.

## రెండో భార్యను హతమార్చిన భర్త -చున్నీతో ఉరివేసి బండరాయితో బాది హత్య



-హత్యకు గురైన మహిళా

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08)ః రెండో భార్యను బండరాయితో అతికిరాతకంగా బాది హతమార్చిన సంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ అనుబంధ గ్రామమైన వెంకన్నగూడ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సీఐ భూపాల్‌శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని ఆలూరు అనుబంధ గ్రామం వెంకన్నగూడకు చెందిన బుడగ జంగయ్య 15ఏళ్ల క్రితం మొదటి భార్య ఉండగానే రజిత(30) రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మూడేళ్ల క్రితం భర్తను వదిలేసి సంగారెడ్డి జిల్లా పటన్‌చెరులో రజిత నివాసం ఉంటుంది. ఆర్సీపురం ఎల్ఐజీ కాలనీలో జంగయ్య నివాసం ఉంటు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఏడాది క్రితం రెండో భార్య రజిత అచూకీ తెలుసుకుని ఆమెకు నచ్చజెప్పి మొదటి భార్యతో కలిసి ముగ్గురు ఒకేచోట ఉన్నారు. కొన్ని రోజులకే మళ్లి వారితో కలిసి ఉండకుండా ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోయింది. రజిత ఆచూకీ దొరకడంతో సోమవారం ఆమెను తీసుకుని స్వగ్రామమైన వెంకన్నగూడ గ్రామానికి వచ్చాడు. తనతో కలిసి ఉండేందుకు ఒప్పించే ప్రయత్నం చేశాడు. గ్రామంలో ఓ పెద్ద మనిషి వద్ద పంచాయతీ పెట్టారు. అయిన రజిత అతనితో కలిసి ఉండేందుకు ఒప్పుకోలేదు. దీంతో ఆమెపై పగ పెంచుకుని హత్య చేసేందుకు పూనుకున్నాడు. మంగళవారం సాయంత్రం చిట్టెంపల్లి గేటు వద్దకు వెళ్లి మద్యం తీసుకుని గ్రామ శివారులో ఇద్దరు కలిసి తాగారు. రాత్రి 12గంటల సమయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. భర్త చున్నీతో భార్య మెడకు చుట్టి హత్య చేసి అక్కడే ఉన్న సిమెంట్ బండరాయితో బాదాడు. అనంతరం పిల్లలకు వీడియో కాల్ చేసి తల్లిని హత్య చేసినట్లు చూపించాడు.గ్రామ మాజీ సర్పంచ్‌కి ఫోన్ చేసి హత్య చేసినట్లు చెప్పి పోలీసులకు లొంగిపోయాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



హంతకుడు బుడగ జంగయ్య

## జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు మాదిగ వర్గానికి కేటాయించాలి

### -ఆలూర్ మాజీ ఉపసర్పంచ్ నర్సింలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08)ః చేవెళ్ల జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు మాదిగ సామాజిక వర్గానికి టికెట్లు కేటాయించాలని ఆలూర్ మాజీ ఉపసర్పంచ్ మొకురం నర్సింలు అన్నారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ....ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు అన్ని రాజకీయ పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి టికెట్లు కేటాయించాలని, ఇప్పటివరకు మాదిక సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వాలేదని, ఇప్పుడు అవకాశం ఉన్నందున తమ వర్గానికి కేటాయించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చేవెళ్ల జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు తాను బరిలో ఉన్నట్లు చెప్పారు. ఎంపీపీ, జడ్పీటీసీ టికెట్ల విషయంలో స్థానికులకే కేటాయించాలని సూచించారు.

## ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08)ః స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. శంకర్‌పల్లి చౌరస్తాలో ఎస్సై శిరీష ఆధ్వర్యంలో బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, రూ.50వేల కంటే ఎక్కువ ఉంటే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులను తరలిస్తే కూడా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు వాహనాల తనిఖీ చేపడుతామని తెలిపారు.ఈ తనిఖీలో ఏఎస్సై బుగ్గయ్య, కానిస్టేబుల్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

## జిల్లేడు-చౌదరి గూడెంలో బిఆర్ఎస్ గ్రూపు రాజకీయాలు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆక్టో బర్:8): జిల్లేడు- చౌదరి గూడెం మండల ములో బి ఆర్ ఎస్ పార్టీ లో అంతర్గత కలహాలు మొదలైనట్టు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తెలిపారు. అసలే ప్రస్తుతం రాష్ట్ర ములో స్థానిక సంస్థల ఎన్నికలు ఆసన్నమైందని, వర్గ పోరు జరగుతుంది అని ఆయన అన్నారు. పార్టీలో గ్రూపు రాజకీయాలు చేస్తున్నాయని ఆయన అన్నారు. నా వర్గం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అని మరో వైపు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి వర్గమని మరికొంత మంది నాయకులు అంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర ములో స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఈ గ్రూపు రాజకీయాలు చేస్తున్నాయని ఆయన అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చిస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ ప్పటి కైన రాష్ట్ర అధినాయకత్వం కల్పించుకొని వెంటనే గ్రూపు రాజకీయాలు లేకుండా చేయాలని ఆయన కోరారు. ఏదిఏమైనా సంబంధిత పార్టీ పెద్దలు కల్పించుకొని గ్రూపు రాజకీయాలు లేకుండా చేయాలని ఆయన కోరారు.

## పిడుగు పడి బాలుడు మృతి



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 8): పిడుగు పాటుకు బాలుడు మృతి చెందిన ఘటన యాచారం మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జోగు మనిష్ (12) అనే బాలుడు మృతి చెందాడు. పాఠశాల అయిపోయాక ఇంటికి వచ్చిన మనీష్,సాయంత్రం కురిసిన వర్షానికి తన ఇంటి ముందున్న వేప చెట్టు కింద ఆడుకుంటుండడం తో అదే వేప చెట్టుపై పిడుగు పడడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు.

# రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మేడ్చల్/మల్కాజ్గిరి జిల్లా, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ యూనిట్ ఎలక్షన్స్ ఈరోజు కూకట్పల్లి హౌసింగ్ బోర్డు రోడ్ నెంబర్ 2 వివేజసినంద పార్క్లో ఉన్న అసోసియేషన్ ఆవరణలోజరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. వెంకయ్య, ఘట్కేసర్ యూనిట్ అధ్యక్షులు రంగయ్య ఎలక్షన్ నిర్వహించారు. ఈ క్రింది వారు కె.పి.హెచ్.బి. యూనిట్ ఆఫీస్ బేరర్స్ ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా డాక్టర్ గిరిధర్, ప్రధాన కార్యదర్శి బి. రవి కుమార్, ట్రెసరర్ గా లలిత కుమారి, ఉపాధ్యక్షులుగా సుదర్శనం, వై. భారతి, అసోసియేట్ అధ్యక్షులు రామనాదం, ఆర్గనైసింగ్ సెక్రటరీ నందయ్య, పబ్లిసిటీ సెక్రటరీగా సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ కిషన్, ఈ కార్యవర్గం 2025-2028 పదవి కాలం ఉంటుందని ఎలక్షన్ అధికారి ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో అత్యాధునిక పబ్లిక్ లైబ్రరీని ప్రారంభించిన కోఫోర్జ్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచ స్థాయి డిజిటల్ సేవలు మరియు సొల్యూషన్‌లను అందించే ప్రముఖ సంస్థ కోఫోర్జ్ లిమిటెడ్ సమగ్ర విద్యా మరియు సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో, అత్యాధునిక "కోఫోర్జ్ పబ్లిక్ లైబ్రరీ"ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. నోయిడా (ఫిబ్రవరి 2024), గురుగ్రామ్ (జూన్ 2025) తర్వాత కోఫోర్జ్ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఇది దేశంలో ప్రారంభించిన మూడవ పబ్లిక్ లైబ్రరీ. ఈ లైబ్రరీని కొత్తగూడలోని ప్రణవ బిజినెస్ పార్క్ 8వ అంతస్తులో (కొండాపూర్ సమీపంలో) ఏర్పాటు చేశారు. 15,660 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆకర్షణీయంగా నిర్మించిన ఈ లైబ్రరీలో ఫ్లోర్-టు-సీలింగ్ గాజు గోడలు, పూర్తి ఎయిర్ కండీషనింగ్, వీల్‌చెయిర్ సౌకర్యానికి అనుకూలమైన విస్తృత మార్గాలు, అలాగే చిన్నారులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పిల్లల విభాగం వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి.

ఈ లైబ్రరీలో 15,000కిపైగా పుస్తకాలు లభ్యం. కథాసాహిత్యం, థ్రిల్లర్లు, ప్రయాణం, చిన్నారుల సాహిత్యం, స్వయం సహాయం, మేనేజ్‌మెంట్, ఆధ్యాత్మికత, కళ, కృత్రిమ మేధస్సు, ఆరోగ్యం, పర్యావరణం, ఫోటోగ్రఫీ, కవిత్వం, జీవిత చరిత్రలు, గ్రాఫిక్ నవలలు, రాజకీయాలు, క్లాసిక్స్ తదితర విభాగాల్లోని విలువైన పుస్తకాలు ఇందులో ఉన్నాయి. పూర్తిగా డిజిటల్




కేటలాగింగ్ వ్యవస్థతో పాఠకులు సులభంగా పుస్తకాలను వెతికి చదవవచ్చు. అందరికీ ఉచితంగా అందుబాటులో ఉన్న ఈ కోఫోర్జ్ పబ్లిక్ లైబ్రరీ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు, ఏడాది 365 రోజులు తెరిచి ఉంటుంది.ప్రారంభోత్సవ వేడుకలో మాట్లాడుతూ కోఫోర్జ్ చీఫ్ బ్రాండ్ %డ% సస్టైనబిలిటీ ఆఫీసర్ అనురాధా సేహగల్ తెలిపారు."గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు. జ్ఞానానికి, విద్యకు పునాది వేసే ఇలాంటి సదుపాయాలను ప్రజలకు అందించడం కోఫోర్జ్ బాధ్యతగా భావిస్తోంది. హైదరాబాద్ ప్రజలకు ఈ అద్భుత గ్రంథాలయాన్ని అందించడంలో మేము గర్వపడుతున్నాం. ఇది రాబోయే తరాల కోసం జీవితాంతం నేర్చుకునే ఆలయంగా మారాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీల దీర్ఘకాల స్వప్నం అయిన స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ నిర్ణయాన్ని తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ హర్షం వ్యక్తం చేసింది. కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి సంయుక్తంగా ప్రకటన చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రేపటి నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, రాష్ట్రంలో బీసీల హక్కుల సాధనకు అనుకూల వాతావరణం నెలకొన్నదని వారు తెలిపారు. బీసీ కమిషన్ ప్రతినిధులు మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా వివిధ బీసీ కులాలపై సర్వే పూర్తి చేసి, ప్రజల సామాజిక స్థితిగతులను విశ్లేషించిన అనంతరమే ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయం తీసుకుంది. అయితే ఆ తర్వాతి పరిణామాలతో ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పుడు ఆ ఉత్కంఠకు తెరపడింది. బీసీ వర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా మరింత బలపడాలని" విజ్ఞప్తి చేశారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి చారిత్రాత్మక మైలురాయిగా ఈ నిర్ణయం నిలుస్తుందని కమిషన్ పేర్కొంది.

## మద్యం దుకాణాల లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :

తెలంగాణలోని 2620 రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపులకు మద్య నిషేధ మరియు ఎక్సైజ్ శాఖ , తెలంగాణ నోటిఫికేషన్ జారీ చేసినట్టుగా నాంపల్లి ఎక్సైజ్ సీఐ సుధాకర్ వర్మ పేర్కొన్నారు. దీనిలో భాగంగా నాంపల్లి పరిధిలోని 12 మద్యం దుకాణదారులు సైతం దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. 21 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు ఉన్న వారు ఎవరైనా దరఖాస్తు రుసుముగా రూ. 3 లక్షలు చెల్లించాలని సూచించారు. లైసెన్సు కాలం 1 / 12 / 2025 నుంచి 30/ 11/ 2027 వరకు ఉంటుందని చెప్పారు. దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 18 వరకు మాత్రమే ఉన్నదని అన్నారు. దరఖాస్తులు సంబంధిత డి పి ఈ ఓ కార్యాలయాలు మరియు కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో స్వీకరించబడతాయని తెలిపారు. పూర్తి వివరాల కోసం https://tgbcl.telangana.gov.in/ts/index.php/site/loginను సంప్రదించాలని ఆయన స్పష్టం చేశారు.

## ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీకి ప్రతిష్టాత్మక 'గోల్డెన్ పీకాక్ అవార్డు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్, 2025 సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన 'గోల్డెన్ పీకాక్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విజేతగా నిలిచింది. ఈ అవార్డును ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రకటించింది.గోల్డెన్ పీకాక్ అవార్డు కార్పొరేట్ పాలన, స్థిరత్వం, వ్యాపార నిబద్ధతలో అత్యుత్తమ ప్రమాణాలను గుర్తించే అంతర్జాతీయ స్థాయి గౌరవం. ఈ అవార్డు, ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ సంస్థ విశ్వసనీయత, పారదర్శకత, వాటాదారుల విలువలను కాపాడుతూ నాణ్యతా ప్రమాణాలను కొనసాగిస్తోందని తెలియజేస్తుంది.ఈ సందర్భంగా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈవో జనమేజయ మహాపాత్ర మాట్లాడుతూ "పారదర్శకత, జవాబుదారీతనం, బాధ్యతాయుత వ్యాపార పద్ధతుల పట్ల మా అంకితభావాన్ని గుర్తించే ఈ అవార్డును అందుకోవడం మాకు గౌరవంగా ఉంది. ఈ గుర్తింపు కార్పొరేట్ పాలన, స్థిరత్వంలో శ్రేష్ఠతకు దారితీసే మార్గంలో మాకు మరింత ప్రేరణనిస్తుంది. దేశ అభివృద్ధికి మా వంతు సహకారం అందించడానికి మేము కట్టుబడి ఉన్నాం," అని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును నవంబర్ 4, 2025న లండన్‌లో జరగనున్న ఐ ఓ డి ఇండియా వార్షిక గ్లోబల్ కన్వెన్షన్ ఆన్ కార్పొరేట్ గవర్నెన్స్ అండ్ సస్టైనబిలిటీ కార్యక్రమంలో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ సీఈవో జనమేజయ మహాపాత్ర స్వీకరించనున్నారు.

# కట్ట నాగయ్యకు నివాళి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న అసిస్టెంట్ లైబ్రేరియన్ కట్ట నాగయ్య (నాగారం/నల్గొండ జిల్లా)ఈనెల 3న గుండె పోటుతో ఆకస్మికంగా మరణించారు. గ్రంథాలయ సంస్థకు ఆయన చేసిన సేవలు మరువలేమని నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ ఎంఏ హఫీస్ ఖాన్, కార్యదర్శి బాలమ్మతో పాటు హైదరాబాద్ గ్రంథాలయ సంస్థకు సంబంధించిన పలువురు ఉద్యోగులు ఘననివాళులు అర్పించారు.నల్గొండ వెళ్ళి నాగయ్యకుటుంబసభ్యులను కల్సుకుని వారికి ధైర్యం చెప్పారు. నాగయ్యసేవలను కొనియాడారు.

# హైదరాబాద్‌లో సైన్స్-ఫస్ట్ ఫెర్టిలిటీ కాన్ఫరెన్స్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సంతానోత్పత్తి వైద్యరంగంలో శాస్త్రీయ ఆవిష్కరణలకు వేదికగా ఫెర్టీ9 సంస్థ, ఇండియన్ ఫెర్టిలిటీ సొసైటీ భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి సైన్స్-ఫస్ట్ ఫెర్టిలిటీ కాన్ఫరెన్స్ ఫెర్టిగ్యాన్ 2025 ను హైదరాబాద్‌లో నిర్వహించనుంది. ఈ కాన్ఫరెన్స్ అక్టోబర్ 11, 12 తేదీల్లో నగరంలోని మారియట్ హోటల్, కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. స్త్రీ జననేంద్రియ నిపుణులను సంతానోత్పత్తి సంభాషణలో కేంద్రంగా నిలబెట్టేందుకు రూపొందించిన ఈ కాన్ఫరెన్స్‌లో శాస్త్రీయ అవగాహన, పరిశోధన ఆధారిత ప్రాక్టికల్ ఫ్రేమ్‌వర్క్‌లు, మరియు పునరుత్పత్తి వైద్య రంగంలోని తాజా అభివృద్ధులను పంచుకోనున్నారు.

వంధ్యత్వం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల జంటలను ప్రభావితం చేస్తూ మహిళల ఆరోగ్యంలో ప్రధాన సవాలుగా మారింది. మారుతున్న జీవనశైలి, ఆలస్యమైన వివాహాలు, మరియు పెరుగుతున్న వైద్య సంక్లిష్టతల కారణంగా గైనకాలజిస్టులు తరచూ రోగుల మొదటి సలహాదారులుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో ఫెర్టిగ్యాన్ 2025, పునరుత్పత్తి వైద్యశాస్త్రంలో నూతన పరిశోధనలను క్లినికల్ ప్రాక్టీస్‌కు అనుసంధానించేందుకు వేదికగా నిలుస్తుంది. రెండు రోజుల పాటు సాగే ఈ శాస్త్రీయ సదస్సులో వ్యక్తిగతీకరించిన అండోత్సర్గ ప్రేరణ, ఐ వి ఎఫ్ ప్రయోగశాలల్లో కృత్రిమ మేధస్సు వినియోగం, సంతానోత్పత్తి సంరక్షణ ఎంపికలు, జన్యు పరీక్షలు, పురుష వంధ్యత్వం, ఎండోమెట్రియోసిస్, పునరావృత ఇంప్లాంటేషన్ వైఫల్యాలు, పి సి ఓ ఎస్ సంబంధిత సమస్యలు, అలాగే వైద్య చికిత్సల చట్టపరమైన అంశాలపై నిపుణులు చర్చించనున్నారు.

ఫెర్టిగ్యాన్ 2025 ద్వారా భారతదేశం మరియు విదేశాల నిపుణులు ఒక వేదికపైకి వచ్చి తమ అనుభవాలను పంచుకోనున్నారు. రోగి-కేంద్రీకృత పునరుత్పత్తి వైద్యానికి దారితీసే సాక్ష్యాధారిత పరిష్కారాలను అందించడంలో ఫెర్టీ9 యొక్క నిబద్ధతను ఈ సమావేశం ప్రతిబింబిస్తోంది.ఫెర్టీ9 సంతానోత్పత్తి రంగంలో విశ్వసనీయతకు మరో మెట్టుఫెర్టిగ్యాన్ 2025 శాస్త్రం, సహకారం, సంభాషణల సమ్మేళనం

# ఓఎంసీఏలో యాచకుడు మృతి ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 2 న ఓఎంసీహెచ్ చౌరస్తాలో గుర్తు తెలియని మధ్య వయస్సున్న యాచకుని మృతదేహం లభించినట్లు నారాయణగూడ అడ్మిన్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి మీడియాకు తెలిపారు. నారాయణగూడ స్టేషన్ కు చెందిన బి మహేష్ , వి రాము నాయక్ లు ఈనెల 2న ఉదయం 9:40 గంటల ప్రాంతంలో వైఎంసిఏ సెక్టార్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. బాలాజీ అనే వ్యక్తి డయల్ 100 కు కాల్ చేసి పిల్లర్ నెంబర్ బి 1162 వద్ద వ్యక్తి చనిపోయి ఉన్నట్టుగా సమాచారం ఇచ్చారు . వెంటనే కానిస్టేబుల్స్ ఓఎంసీఏ చౌరస్తాకు వెళ్లి చూడగా 40 నుంచి 45 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి చనిపోయి ఉన్నట్టుగా గుర్తించారు. అతని కుడి చేతిపై రాజు అను పేరు పచ్చ బొట్టుగా గుర్తించినట్లు చెప్పారు. అదే రోజు మధ్యాహ్నం 12 : 30 గంటలకు కానిస్టేబుల్ బి మహేష్ తన వద్ద ఉన్న వివరాలతో స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన తాము మృతుడి వివరాల కోసం తదుపరి ఇన్వెస్టిగేషన్ సాగిస్తున్నట్టుగా ఎస్సై మీడియాకు వెల్లడించారు. అతను ఈ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు వెల్లడించారు.

# మహా అన్నదానం..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వివేక్ నగర్ నల్లపోచమ్మ ఆలయం వద్దపవిత్రమైన దసరా నవరాత్రి ఉత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నదానం నిర్వహించారుఈ అన్నదాన కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, కాలనీ పెద్దలు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. గోపాల్, డాక్టర్ నరేష్ గౌడ్‌తో పాటు వాణీశాస్త్రి, సత్యం దోనేటి, నర్సింగ్ రావు, గోవర్ధన్, అఖిలేష్, సామల శ్రీనివాస్, భవానీ శ్రీనివాస్, తాడేపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, వంశీ, బోనాల సాయినాథ్, వనజారాణి, లలిత, కిరణ్, మంచల కిరణ్, హరానాథ్, శరణ్, సురేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. ఆలయ పూజారి భవానీ శ్రీనివాస్ భక్తులకు అమ్మవారి ఆశీస్సులు అందిస్తూ, ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమం వివేక్‌నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, సామాజిక ఐకమత్యాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం అని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఓటు చోరి సంతకాల ప్రచార అవగాహన సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, పీసీసీ కార్యదర్శులు గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, కోలన్ హనుమంత్ రెడ్డి, పీసీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి, భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ లతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భారతదేశ పౌరులు ఓటు హక్కుల తొలగింపును అంతం చెయ్యాలని డిమాండ్ చెయ్యాలని కోరారు. బిజెపి ప్రభుత్వం రాజకీయంగా దెబ్బతీసెందుకే ప్రజాసౌమ్యాన్ని కూని చేసేందుకే ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ రాహుల్ గాంధీ సుఆలోచనతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేదుకు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మెషిన్ రీడబుల్ ఓటర్ జాబితాను హక్కు దారుని ఫొటోలతో పాటు ఎన్నికలకు ముందు ఛాయాచిత్రాలతో కూడిన డ్యూప్లికేషన్, చేర్పుల జాబితాను బహిరంగంగా విడుదల చేసేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, చైర్మన్ లు, ఎస్ సి, బీసీ, ఎస్ టి, లేబర్ సెల్ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి : వెంకటేష్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాల ని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ ప్రెసి డెంట్ టి. వెంకటేష్ యాదవ్ అన్నారు. బుధ వారం ఆయన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు గౌతం నగర్ 141 డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని హిల్ టాప్కా కాలనీలో నూతనంగా చేపడుతున్న కమిటీ హాల్, సీసీ రోడ్లు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడు తూ మల్కాజిగిరి అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎంతో కృషి చేస్తు న్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చా కా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజ యవంతంగా అమలు చేస్తుందని చెప్పారు. మల్కాజిగిరిలో మైనంపల్లి హన్మంతరావు సహకారంతో గౌతంనగర్ డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా పూర్తి అవుతున్నాయని ఆయన తెలిపారు. కాలనీ వాసుల విన్నపం మేరకు కమిటీ హాల్, సీసీ రోడ్లు నిర్మాణ పనులను ఇటీవలే చేపట్టడం జరిగిందని, హన్మంతన్న ఆదేశాల మేరకు తాము ఈ పనులను పరిశీలించటం జరిగిం దన్నారు. నాణ్యత ప్రమాణాలకనుగుణంగా ఈ పనులుసాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి,



ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని వెంకటేష్ యాదవ్ కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌతంనగర్ 141 డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, సీనియర్ నాయకులు మేకల రాము, చెన్నయ్య,సాయి, పరమేష్, శ్రీకాంత్ యాదవ్, కొమురయ్య, శంకర్, కాలనీ వాసులు రాజు, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో వైద్యం, ఖర్చు నియంత్రణ నుంచి భవిష్యత్తు సిద్ధత

## - నమ్మకమే భారత ఆరోగ్య విజన్ 2047 - ఫిక్కీ హీల్ 2025లో వరుణ్ ఖన్నా




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇండియన్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఫిక్కీ) ఆధ్వర్యంలో నిర్వహించే వార్షిక ఆరోగ్య సదస్సు ఫిక్కీ హీల్ 2025, నేడు న్యూఢిల్లీలోని ఫెడరేషన్ హౌస్‌లో ప్రారం భమైంది. ఈసారి ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీ 25వ వార్షి కోత్సవాన్ని జరుపు కుంటోంది. ఈ సందర్భంగా "కేర్ఏ25: డిఫైనింగ్ మూ మెంట్స్ ఇన్ హెల్త్‌కేర్" అనే థీమ్‌తో సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగం చేసిన అభివృద్ధి ప్రయాణాన్ని గుర్తు చేస్తూ, 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాన్ని చేరుకునే మార్గాన్ని చూపిస్తుంది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో 400 మందికి పైగా ప్రతినిధులు, 80 మందికి పైగా వక్తలు పాల్గొన్నారు. వీరిలో ప్రముఖ విధాన నిర్ణేతలు, ఆరోగ్య రంగ నాయకులు, ఆవిష్కర్తలు అంతర్జాతీయ నిపుణులు ఉన్నారు."కేర్ఏ25: డిఫైనింగ్ మూమెంట్స్ ఇన్ హెల్త్‌కేర్" అనే ఇతివృత్తంతో ప్రారంభమైన ఈ రోజు కార్యక్రమం, ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీ చైర్, మహాజన్ ఇమేజింగ్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ హర్ష్ మహాజన్, ఫిక్కీ హీల్ 2025 చైర్మన్, ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీ కో-చైర్ మరియు క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ (కేర్, కిమ్స్ హెల్త్ ఎవర్ కేర్) గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా కీలక ప్రసంగంతో ప్రారంభమైంది.క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ (కేర్, కిమ్స్ హెల్త్ , ఎవర్ కేర్) గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా, సభలో పాల్గొన్న వారిని ఆత్మీయంగా స్వాగతిస్తూ, ఈ సమావేశం ప్రధాన అంశాలు ృ యాక్సెస్, సామర్థ్యం, నాణ్యమైన సేవలు ృ గత 25 సంవత్సరాల్లో భారత ఆరోగ్యరంగంలో జరిగిన మార్పులను ప్రతిబింబిస్తున్నాయని వివరించారు. భారత ఆరోగ్య రంగాన్ని నాలుగు దశాబ్దాలుగా మార్గనిర్దేశం చేసిన డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి దూరదృష్టి నాయకత్వం, అనుభవానికి ఖన్నా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. "లవ్ అండ్ ప్రాఫిట్" పుస్తకం నుంచి ప్రేరణ పొందిన ఆయన, డేటా, వాస్తవాలు, సమాచారం ముఖ్యమైనవే అయినప్పటికీ, రాబోయే 25 సంవత్సరాల్లో భారత ఆరోగ్య వ్యవస్థ అభివృద్ధికి దారి చూపేది "స్వచ్ఛమైన ఆట జ్ఞానం" అని స్పష్టం చేశారు. ఆయన భారతదేశం యొక్క గొప్ప బలం అయిన 1.4 మిలియన్లకు పైగా నిపుణులైన వైద్యులుతో కూడిన విస్తారమైన వైద్య శ్రామిక శక్తిని ప్రశంసించారు. దేశ ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తు అభివృద్ధి ఈ బలమైన పునాదిపైనే నిర్మితమవుతుందని వరుణ్ ఖన్న పేర్కొన్నారు.మేము నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పెద్ద స్థాయిలో, సరసమైన ఖర్చుతో అందించగల సామర్థ్యాన్ని చూపించాం. ఇప్పుడు మా ప్రాధాన్యత లను పునఃసమీక్షించాల్సిన సమయం వచ్చింది. ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీ చైర్, మహాజన్ ఇమేజింగ్, ల్యాబ్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ హర్ష్ మహాజన్ మాట్లాడుతూ, "ఫిక్కీ ఆరోగ్య రంగంలో 25 ఏళ్ల ప్రయాణాన్ని జరుపుకుంటున్న సందర్భంలో, ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించడంలో సమిష్టి బాధ్యత, అందుబాటులో ఉన్న సేవలు, అలాగే కొత్తదైన వైద్య సంరక్షణ నమూనాలను ముందుకు తీసుకువెళ్ళడమే మా ప్రాధాన్యత." అని తెలిపారు. ఈ ప్లీనరీ సెషన్‌లో భారత్‌లోని ప్రముఖ హెల్త్‌కేర్ నేతలు డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి (అపోలో హాస్పిటల్స్), డాక్టర్ నరేష్ ట్రెహాన్ (మేదాంత), డాక్టర్ అరవింద్ లాల్ (డాక్టర్ లాల్ పాత్‌ల్యాబ్స్), డాక్టర్ ఆజాద్ మూపెన్ (ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్), డాక్టర్ ఎం. ఐ. సహదుల్లా (కిమ్స్), డాక్టర్ సింఘాల్ (మారెంగో ఆసియా హాస్పిటల్స్), డాక్టర్ ధర్మిందర్ నాగర్ (పారాస్ హెల్త్), శ్రీమతి అలీషా మూపెన్ (ఆస్టర్ డిఎమ్ హెల్త్‌కేర్), డాక్టర్ షుచిన్ బజాజ్ (ఉజాలా సిగ్నస్ హెల్త్‌కేర్ సర్వీసెస్), తదితరులు పాల్గొన్నారు. ఫిక్కీ హీల్ 2025 యొక్క మొదటి రోజు భారతీయ ఆరోగ్య రంగంలో నాయకత్వ వారసత్వాన్ని గుర్తించి, భవిష్యత్తులో మరింత జవాబుదారీతనం, సాంకేతికత ఆధారిత, రోగి-కేంద్రిత ఆరోగ్య సేవలను ఏర్పరచాలనే సంకల్పాన్ని కూడా స్పష్టంగా చూపించింది.

# ఫుట్‌పాత్ ఫ్లై ఓవర్ ఎవరి కోసం..?



హయత్ నగర్, మేజర్ న్యూస్ః విజయవాడ హైవే పై వనస్థలిపురం, ఆటోనగర్ మధ్యలో నిర్మిస్తున్న ఫుట్‌పాత్ ఎవరికీ ఉపయోగపడకుండా నిర్మాస్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. అటు వనస్థలిపురం బస్ స్టాప్ నకు, ఇటు ఆటోనగర్ బస్ స్టాప్‌నకు దగ్గరలో లేకుండా మధ్యలో నిర్మిస్తే ఎవరికి ఉపయోగం అని ప్రశ్నిస్తున్నారు. వనస్థలిపురం బస్టాప్‌లో ఎక్కువగా రద్దీ ఉండగా అక్కడ నిర్మించినా ఇబ్బంది లేకుండా ఉండేదని, లేదా ఆటోనగర్ బస్టాప్ వద్ద అయినా ఫుట్‌పాత్ ఫ్లై ఓవర్ నిర్మిస్తే అక్కడ ఉన్న కంపెనీల్లో పని చేసే వారికి ఉపయోగంగా ఉంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బస్టాప్‌లకు అందుబాటులో ఉంటేనే బాగుంటుందని, ఆదిశగా అధికారులు ఆలోచించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## జియో స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ సుచిత్ర ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రి మొబైల్స్ జియో స్టోర్ ను బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించి వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, తోకల నగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, అరుణా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, జయం చారి, డీజే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వాహనాదారులపై ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించిన నగర ట్రాఫిక్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా వారం రోజులపాటు జంట నగరాల్లో నిర్వహించిన " రాంగ్ సైడ్ డ్రైవింగ్" ట్రాఫిక్ పోలీసులకు ఎంతో సత్ఫలితాలను ఇచ్చింది. జంట నగరాల్లో రాండ్ సైడ్ డ్రైవింగ్‌వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి. జోయల్ డేవిస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఈనెల 1వ తేదినుంచి 7వ తేదివరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 10,652 కేసులను వాహనాదారులమీద నమోదు చేసినట్లు,వాహనాదారులమీద పెనల్టీలు విధించడం జరిగిందని నగర జాయింట్ కమీషనర్ తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌వల్ల తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందుకే,వీటిమీద ప్రత్యేకంగా డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వాహనాదారులు ఇకనైన రాంగ్ సైడ్‌లో ఏమాత్రం డ్రైవింగ్ చేయవద్దని,ఒకవేళ ఆలాంటి పద్ధతులకు పాల్పడితే, కఠిన చర్యలు తప్పవని నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ హెచ్చరించారు.